మోక్ష శ్రీ సత్కము

13261

శ్రీరామచంద్రాయనమః

శ్రీవిఘ్నరాజాయనమః

శ్రీశ్రీజగదాలంబాయైనమః

మోక్షార్ధిశతకము

"ఇయ్యది"

శ్రీరామచంద్రపరప్రసాద లబ్ధకవిత్వధుర్యుండు

సువిద్వజ్జనవిధేయుండును మరాప్రువంశపయః

పారావారరాకా సుధాకరదాలినాయక

ప్రథమ తనూభవుండునగు జగన్నాథకవిచే

భగవద్భక్తుల కత్యంతోపయోగముగ

శ్లోకరచియింపఁబడి పండితులచే

పరిష్కరింపబడినది.

మొదటికూర్పు 1000 ప్రతులు.

చీమలపాటి రామమూర్తి అండుసన్సువారి స్వకీయ

ముద్రాక్షరశాలయందు

బళ్లి సత్యనారాయణచె అచ్చొత్తింపబడియె

1914.

శ్రీరామ.

విజ్ఞాపన

ఉత్పలమాల.

ఓకవివర్యులార సుగు • ణాకరులార మహాత్ములార నే
మీకరుణాకటాక్షమున • మిక్కిలిభక్తి నినూరు పద్యముల్
ఆకొని వ్రాసితిన్ఘనుడ • నంచునగర్వముతోడ వ్రాయగా
ఢీకొనలేదు సత్కవినటం • చనుదాంభికుఁ డందలేద హో
(శ్రీ)కరులార సత్కవుల • సేవకుఁడన్ భవదీయసత్కృపన్
జేకొనితింతెగానిగన • జూడఁగ ప్రియమరి తప్పెంచు కే
తేకువయాంధ్రపున్ అమర • దేశ్యపుభాషలు గల్గు గ్రంధముల్
యేకడజూడలేదు ~ తు • లేకడనో గణమ్ము నెన్నలో
ప్రాకటలీల ప్రాసయెటో • పేర్మి నెఱుంగను శూద్రజాతుడన్
నాకెనయవ్వరంచనుచు • నీల్గగలేద ఘహాదుకూరిమిన్
జేకొన నెంచి పద్యములు • జెప్పితి నారయ భక్తి కంతయున్
యేకమటంచు తప్పులను • నెన్నరు ప్రాజ్ఞులటంచు నాసిం
చీకృతివీధ పెట్టితిని యేమి • నెఱుంగక సూనుభాషలన్
గాకులబోలి తప్పులను • గాంచెడి గాకవిలోకబృందమున్
యేకడనుంటినో మదిని • నెన్నను సద్బుధసత్కవ్యులార యే
యేకడనైన తప్పులను • గేరిచినాయభివృద్ధిఁ గోరి దా
నాకడకంపెనన్ ద్విగుణియ • సత్సప్తా నైనను ... టీనేనుమీ

పాశ్చాత్యసత్కటాక్షమున ♦ పూజ్యవిహీనములైన దేశముల్
బోకడ్రోతుసత్కృతుల ♦ బూనరె వంశనమాచరించెదన్

ఇట్లు
విన్నవించు
బుధవిధేయుడు
మతారిపు జగన్నాథస్వామినాయుడు.
గంగాడ.
బొబ్బిలి తాలూకా
విశాఖపట్నంజిల్లా.

కవి వంశావళి

శా. శ్రీ ధరాత్రిపుకులంబునందుదయమై • జెన్నొందివాచాదృఢిన్
భూమిన్ సార్థ్యకులస్సుధీతతనిజల్ • వేర్మిన్ ప్రజల్పల్కగా
కామం బేమియులేక మారెము (• కౌశల్యతో సాటియా
భామన్ అచ్చనునామునిపెండ్లియయెదా • పేరున్ జగ్గునాయుండనన్

ఉ. ఆతనికచ్చమాంబకును • యాజకుమారులబోలినల్వురున్
పూతచరిత్రులీవసుధ • బుట్టిరితల్లియుతండ్రియున్ బుధుల్
ఆతరిమేలుమేలనగ • వారలువృద్ధినిజెందిరంతలో
చాతురిగర్గిమేటియన • జాలినసూనుడు అఖిలుండొగిన్

ఉ. ఆతనుగాంచిమపెత్తనము • నందరునానన జేసిభూమిలో
జాతమటన్నసీతనిశ • జోడటలేదనిపెద్దలెన్నగా
పూతచరిత్రుడైయెనెక • పంచయుతీలనుదీర్చనేర్పుగా
ధాతలరాముమారుగను • తప్పక జేసెనటంచునెన్నగన్.

ఉ. దీనులబ్రోచుటందుకృప • దప్పకయుండుటశత్రువర్గమున్
పూనికమొంపబూనుటలు • పూజ్యులభూసురులన్ సురావళిన్
ధ్యానమొనర్పుచుంటసరి • దానవనాశనుడంచునెన్నగా
ధానయువతిన్మైపరిబలె • దాల్నయభాగ్యముబొందిధీయుడై

ఉ. ఆతడుసీతబోలుసతి • నెక్కసుధీమణియైనకమాంబనే
పూతచరిత్రిపెండ్లియయె • పొందికనందరుమెచ్చునట్లుగా
భూతలమందుపొల్పెసగె • బుద్ధులసుద్దులనొప్పుగాంచుచున్
సీతయురాముడేయనగ • సంతసమేమినిపెద్దలెన్నగన్,

గీ. దేవదేవుని సత్కృపఁజెంది వారు
వసుధఁగాంచిరి విశ్వేశనరసుతులను
పేర్మిజగన్నాథ వెంకటస్వాములనఁగ
అందుజగన్నాథమను నగ్రసుతుఁడ నేను.

ఉ. నాలవజాతివాఁడనయి • నాక్యహితమ్మగు గ్రంథరాజముల్
లీలనొనర్పఁగాఁదగిన • నేర్పరినొకవినంచువ్రాయుటల్
జేలతనమ్ముగానకృప • జేసొనన దగు తప్పులన్నియున్
వీఁగుమాండ్కిఁ దిద్దుఁడని • వేఁడితిసద్బుధపండితాళినిన్.

ఇట్లు
విన్నవించు
బుధవిధేయుఁడు,
మరాప్రు జగన్నాథస్వామినాయుఁడు.
గంగాడ.
బొబ్బిలితాలూకా
విశాఖపట్నంజిల్లా.

శుభమస్తు

మోక్షార్థిశతకము

ఉ. శ్రీయును శంఖచక్రియులు • జెన్నలరారెడి దేవదేవ సే
పాయనిభక్తిమార్గమున • ప్రాంజలినై శతకంబుగూర్చినీ
కీయగబూనితిన్ గొనుము • యిందిరసుందరిప్రాణమిత్రమా
ఆయెడదుక్కణిల్ గొనిన • యట్టులతప్పుల నెన్నకీమెడన్.

చ. యతియనునట్టిలో తెలియ • దట్టిలొ ప్రాసయెగుంగనీకృపా
చతురత జేసి చెప్పితిని • చక్కనిభక్తినిమాయపద్యముల్
హితమతిజూడుతప్పులను • నెన్నకుభక్తికితప్పులుండునా
అతికరుణాన్వితా చెరుకు • వంకలుబోయినతీపిబోవునా. 2

ఉ. వ్యాసమునీంద్రు డాదియగు • వారలసత్కృతులందునీవునా
నీసముగానియీకృతిని • వేమరుచుల్కగజూతువన్న నా
యాసముబొందియీశతక • మర్పినివ్రాయను గొప్పకోర్కులన్
బాసలునీవెరుంగవని • పామరమందిటువ్రాసితింజుమీ. 3

ఉ. కాకులుబోలినాడనని • గాంచకుమీకృతికన్యకంమునన్
నేరముగల్గనేని మొక • నేర్పునదాన్నవరించి ప్రేమబల్
గౌరవముంచియీకృతిని • గన్గొనిమిత్రులతల్లిదండ్రులన్
వారకజేర్పునీకపవి • కుంఠసిధ్ధానము పాపహారమున్ 4

శా. ఏరా రాఘవ యింతపంతమటరా • యేతాదయంజూడరా
తారా మ్రొక్కెద చక్కనయ్య యికనీ • రాపేలచాలించరా
మారాకారశుభాంగ న్యాయమటరా • మాటాడకున్నావు నీ
కారుణ్యంబది యెందుసేగెనొకొ శ్రీ • కాంతామనోనాయకా. 5

ఉ. ఎన్నివిధంబులం బిలువ • నేమనిపల్కవు రామచంద్ర నన్
గన్నెడదేర్చ దిక్కెవరు • కర్మవిమోచన దీనరక్షుని
కన్నను వేరులేరికను • కాదనిపల్కక యాదరించి నీ
సన్నిధిజేర్చుకోగదర • సజ్జనచిత్తవిహార భృంగమా. 6

మ. కరుణాసాగరయంచు వేదములు • ఘోషింపుచుండంగ నే
స్థిరమంచున్ నెరనమ్మినీపదములన్ • చిత్తంబులో నిల్పితిన్
యరలేకిప్పుడు నన్ను బ్రోవకునుతమా • యబ్జాక్షిచిత్తేశ్వరా
గురిగానమ్మినవాని వీడినజనుల్ • గుర్తింతురా యీపయిన్. 7

చ. చిలుకనగీపతంశ్రీయగు • శ్రీధవుడే సకలంబు బ్రోచు నం
చెలిమిని బల్కు సత్సభుల • యెన్నికలన్నియు నీటముంచిన
న్నలమట నొందజేయతగ • వానగవా పగవాడనా యికన్
చలమును గట్టిపెట్టి కృప • జూడర వేగమె జానకీవరా. 8

మ. సతమం దేటికి భక్తబృందములన • త్కారుణ్యభావంబుతో
మతినోచింపక బ్రోచినావపుడు నా • మార్గంబులన్ దప్పగా
నతియాలోచనమేలతప్పదిక శ్రీ • నారీమనోల్లాస నే
గతినీవేయని వేడుచుంటినికృపన్ • కాపాడ రాజేశ్వరా. 9

మ. మును నేజేసిన పాపమెట్టిదొకొనా • మాటైన నాలింపవో రా
ఘవ దాక్షిణ్యనిధాన సర్వజనులన్ • కాపాడగా కర్తవై
నను నేలా యిటువీడనాడితివి నా • నేరంబులందోర్చి నీ
కనులన్ దీనునిజూడ రాముదముతో • కంసారి నే మ్రొక్కెదన్ 10

మ. అలనాఁడాసభయందు ద్రౌపదికియీ ♦ వాకట్టుపుట్టంబులున్
చలమ్ముఁబూనినరావణాసురుని దు ♦ శ్శీలంబునీవెంచకన్
ఇలపైనాతనితమ్ముఁడంచనకయ ♦ విభీషణున్ లంకకున్
కలకాలంబునురాజుజేస్తివిగదా ♦ కంజాక్షనాపాపమా. 11

ఉ. దీనులఁబ్రోవఁగంకణము ♦ దాల్చితివీవని దెల్పుశాస్త్రముల్
విన్నులఁగాంచినిక్కమని ♦ కంసవిమర్దననిన్నునమ్మినా
మానసమెల్లనీకునయి ♦ మాయదలంపక ధారవోస్తినో
యానసపద్మజరానను ♦ నేఁగలికూరిమినాదరించవో. 12

శా. వాదాపిల్చిన పల్కరాద ♦ కృపలేదా సబృందాశ్రితా
రాధాదీనునియందునత్క్రపసుదిన్ ♦ రాధామనోల్లాసయి
గాథేలంచుమనంబునందలచితో ♦ కంజాక్షనీభక్తులన్
లేదాపూర్వమునీవు బ్రోవగను నన్నేలాబ్రోవవోరక్షకా 13

ఉ. దాపమనోహరాయిటుల ♦ దాసునియందునదప్పులెన్ననీ
వాసికిమోసమౌనుగను ♦ వాసియువన్నెయుగల్గినాడవా
వాసిదొలంగజేయుతగ ♦ వానరసారమణీమనోహరా
దాసటవేరులేదికను ♦ భక్తునిబ్రోవరదాసపోషకా 14

ఉ. నీపదపద్మయుగ్మములు ♦ నెమ్మదిలోపలనిల్పియుంటినో
పాపదవానలాపరమ ♦ పావననాముడదీనపోషనా
పాపములెల్లబోదోలగ ♦ భవ్యమతిఁగనుమింకరామ యీ
కోపము న్యాయమాసురని ♦ కాయమనోహరదీనపోషణా 15

ఉ. భక్తులగాచుటేబిరుదు ♦ భవ్యచరిత్రనికంచుసన్మునుల్
ముక్తినిబొందిరనుచుమును ♦ మున్నుగదెల్పినవేదశాస్త్రముల్
సక్తుగనమ్మినీస్మరణ ♦ సంతతమ్ముఁగనుచుంటినాత్మలో
ముక్తినొసంగుమీచలము ♦ ముద్దుగదోచెనభక్తపోషణా 16

ఉ. యెందుకు తావు పిల్చినను। యేమని పల్కవు నేరమేమి ము
న్నెందరిఁ బ్రోవలేదు కృప • నెందరికోర్కులు దీర్పలేమున
న్నెందుకుఁగావరాదు దయ • నేటికి జూడవు చాలు చాలు నీ
నిందలఁ బొందనేలనను • నిప్పుడె బ్రోవుము సద్గుణాకరా 17

మ. పరమద్రోహి యజామిళుండు మృతి • ప్రాప్తంబైన యవ్వేళ
లో నిరతంబున్ ప్రియపైన యాఖరుసుతున్ నారాయణా
యంచుయా
జల ముప్పున్ బిలువంగ వానినిత్వరన్ • ధన్యాత్ముని జేసియా
వరవైకుంఠపదంబు నిచ్చితివి నాడే • వారాసిగంభీరకా 18

శా. నాపాపంబునుగాకయున్న నురమా • సాధాపర కేలనన్
శాపాడంగనుజాలివీవనుచునా • శాహ్యార్ధముల్ మానసా
నీపాలంబడి యెందరెందరో బుధుల్ • నీస్థానముల్ జేరరా
భూపాలాన్వయజాత వేగమె ననున్ • బ్రోవంగ నీకింపుమా 19

మ. యురమే వాసము శ్రీరమాసతికినీ • యుద్యోగమే భక్తులన్
సరిగాబ్రోచుట చేతబట్టిన విశ్రీ • శంఖంబు చక్రంబునున్
స్థిరమౌ వాసము క్షీరసాగరమునీ • తల్పంబు శేషుండహా
భరమా భక్తులబ్రోవనీకు • వనమాలీ భక్తసంపోషణా 20

ఉ. మిక్కవమీర రామయని • మాటికిబిల్చిన బల్కవేమినా
చక్కని నిల్చి భక్తవర • జాలిని బొందగనీకునేలటం
చక్కరతోడ బ్రోవుమిక • అంబుజలోచన యట్లుగాని చో
నెక్కడటంచు నెంచసుమి • నేర్పడగౌరవహాను జేసెదన్ 21

ఉ. అక్కటరామ రామయిటు • లక్కటికంబొకయింత లేక నా
దిక్కనజూడకుంటివిది • ధర్మమటంచు నీకుదోచెనా
పక్కితురంగ వాహనమ • పాలనశాయుగభారమైతినా
చక్కనివేల్పు దుష్టజన • శాసనమింకకతనంబు చాలురా 22

ఉ. యెక్కడి కేగితో యినను ◆ నెవ్వరి పాలొనరింతొ వ్రాయి నే
నెక్కడ బోదునో యిమును ◆ నెవ్వరినీగతి జేస్తి వ్రాయు నా
దిక్కు నినమ్మితో యి పెర ◆ దేవుని నెవ్వరి వేడనో యినీవ
దక్కిననిన్ను నీడనుగ ◆ దోయి హరీ యెటు జేసినన్ సరే 23

ఉ. యెప్పుడు పాపపుంజముల ◆ నెన్నటి నోతగ జేసినాడనే
పెక్కు తెరంగులన్ పరుల ◆ పసుల బాములగూడి సుఖించినాడగా
నొక్కటియైన ధర్మపథ ◆ మొక్కడ జేయగ లేను లేదహా
నిక్కము నీపుసంస్మరణ ◆ నేర్చితినన్ను గ్రాపజూడుమీ తగన్ 24

ఉ. పక్కి తురంగ వాహనను ◆ బాములు పెట్టుట న్యాయమోయి నా
చక్కని దైవమీవనుచు ◆ చాలగ నమ్మితి నోయి రామ నీ
విక్కఠినంబు జేయతగ ◆ వెవ్వరు దిక్కిదనోయి దీనులిం
కెక్కడ బోదురోయి భవ ◆ దీయ దయన్ గనజూపకుండినన్ 25

చ. యిలగల జీవరాసులకు ◆ యిందిర సుందరి ప్రాణనాథుడే
తలపగ తల్లిదండ్రి గురు ◆ దైవము టంచును బల్కు వేదముల్
కలల తెరంగులాయమును ◆ గాచితివంచను భక్త చారితల్
యలమిన బద్ధమౌ యెనను ◆ నెక్కడు దైవమనంగ జెల్లునే 26

మ. మును నే జేసిన పాపమెంతటిదయో ◆ ముఖ్యంబుగ భక్తులన్
అనయంబున్ కనుఱెప్ప చందమున కా ◆ పాడంగ దీక్షించు నీ
ఘనదీక్షన్ విడనాడినా మొఱ చెవిన్ ◆ కంజాక్ష నాకింప వ్రా
యన ఘా పావనన మదీయుని కృపా ◆ యబ్ధిన్ బకన్ దోర్తియు మా 27

ఉ. యెంతని వేడుకొందు కృప ◆ నింతయు జూపవు రామ రామ నే
సుంతయు నీదు మూర్తిగన ◆ జాలని పాపుడనైతి నాథమా
కాంత మనోహరా కృపను ◆ కన్నుల జూడవు దీనరక్షయిలా
స్వాంతన మింక మానినను ◆ మన్నన కాయదరా దశాంతకా 28

మ. యిలనేజేసిననన్ని తప్పిదములే • నిశ్శేషసీవెంచినన్
అలతప్పుల్ దలపోయనేమిటికినీ • రాకాకమున్ బ్రోవవా
దలపోయన్ అలతప్పుకన్నగలేదా • దైత్యాదిసీనామముల్
పలవింపన్ కరుణించువాడవుగదా • భక్తునీ విడన్ న్యాయమా 29

మ. చలమేలా కరుణాలవాలననునే • చందానకాపాడదో
తులువన్ తుచ్ఛుడజారుడన్ ఖలుడనే • దుష్టాత్ముడన్ నామము
న్నెలవిన్ బ్రోవ్రమటంచు వేడితినా • యజ్ఞానసుజ్ఞానముల్
దలపోయన్ వలదింక రక్షణమదిన్ • దామోదరా వాల్ప్రమా 30

మ. యిలనేనెత్తినయెన్ని జన్మములలోనా • యాజన్మలందేమినే
ఫలముల్ జేసితినో యెరుంగనుగదా • పద్మాక్షయా ప్రొద్దిసన్
తెలసిన్ జేసితి పెక్కు పాపములహా • దోషాటకీకిలిన్
దెలిసిన్ దెల్యక జేయుపాపములు నే • ద్రెళ్లన్ జేయు రామొక్కెడన్

మ. ధనయాకర్షణమాన లేదు వినుమీ • దారాదులన్ భ్రాంతినా
మనమందున్ విడలేదు నా కరుణయో • మాటిక్కన్ పరివర్తిల్లినన్
ఘనమోయంచు దలంచెదన్ రఘువరా • కాసింతయున్ చింతనే
గనబోనింక నుసీదుసన్నిధికినై • గాంక్షించి చింతించెదన్ 32

మ. గలవెన్నో మనమందు కోరికలు నా • కామ్యార్థముల్ దీర్చని
న్నెలమిన్ వేడితి దీర్చవన్ సరియెలే • కున్నన్ సంతసం బేసుమీ
చలపోరిన్ నిను వేడమోక్షమునకై • సాధించెదన్ నిన్ను నా
తలపున్ దీర్చిన దీర్చకున్న నుభవ • స్థానంబునన్ జేర్పుమీ 33

మ. ఖలకీర్తాకుజనాళి రక్షకరుణా • కంజాక్షనీ భక్తులన్
చెలిమిన్ సేవలొనర్పపై వయిగనే • చేయించితిన్ జేసితిన్
ఖలమార్గంబులు భక్తబృందములకున్ • కంసారియా కోపమున్
నిలుపన్ రాదు సుఖాభవద్దర్శనములో • నీ తేజవ త్రైక్షణా. 34

ఉ. నామనమందునిల్చినను • నెప్పుడునర్థుల కోర్కెదీర్చుమం
చోమహితాత్మ నన్నునియు • మించిధనంబుల వడ్డదీతినా
కేమియుచెప్పవేమిటొటు • నర్థుల నర్థత దీర్చువాడనీ
వేమదియెట్లు జేసినను యన్నిటకర్తృవు నీవెయాకదా 35

చ. కటకటయిప్పుడింతయలు • శారఘుపుంజర నన్నునీగతిన్
పటుతర దుఃఖవారినిధి • బాల్పడజేయగ సంతసంబెమీ
చటుల తరప్రభావములు • సంతతమున్ భజియింపు చుంటివ
న్నిట విపదబ్ధి దేల్చితెర • వేర్పడజేయగ దేరమావరా. 36

మ. ధనమీయందగ బుద్ధిపుట్టి వరమా • తన్వీమణి భార్యనా
ఘనమాశత్రులద్రుంపబూనిననునీ • కాచక్రము న్శద్దునీ
వెనయస్ మోక్షములివ్వబూనిననునీ • నాసంబు వైకుంఠమే
ఘనదాక్షిణ్యనిధాన యేకొరతనీ • కీసంతయున్ లేదురా 37

ఉ. ఆశలువ్యర్థమాయె మును • పాడినమాటలబద్ధమాయె నీ
దాసులుకల్లలాయె కృప • బాసితివయ్యోయొ రామచంద్ర నే
జేసిన నేరమేమి దయ • జూడవించుక దీనరక్షకా
మోసముజేయదీక్షవిడి • మోహనరాయవకీర్తినొందెదే 38

చ. మునపటిభక్తులన్ముదము • మీరగబ్రోచితివంచువేమరున్
ఘనముగబల్కశాస్త్రములు • కల్లలుగాగనుపించెనిప్పుడీ
వనయువు వేడునన్ను ప్రియ • వత్సలతన్ గనజాలకుండుటన్
జనశరణాగతావలదు • చయ్యనకీర్తిదాలంగజేయగన్ 39

ఉ. దీనకృపాంతరంగ కడు • దీనుఁడదీనుడదీనజాతుడన్
ధ్యానమొనర్చుచుంటి కృప • జూడమటంచును వేడుచుంటినో
వానరరాజరాజ విన • వయ్యెఁ రాకనువీడుమయ్యయీ
దీనునిబ్రోవుశీఘ్రముగ • దివ్యమునీశ్వరహృద్యరత్నమా 40

మ. యమునాగేయన్ వలదింక నించుకయు ర • క్షాక్షిణదీక్షావరా
గడిమైనవ్వాడకుండ వేసిన ననున్ • గన్నెత్తి వీక్షింపవా
గడువయ్యెన్ ననుబ్రోవకుండితివి నీ కంజాత పాదద్వయిన్
దృఢభక్తిన్ మనమందు గట్టితినుగా • దన్నైన నూనవి త్రేశ్వరా 41

శా. ఔరా రాకశినాత్మ నిన్నటుబుధుల్ యాచించి స్తోత్రించి కో
వారా బల్కన్ప్రవిశ్వసనవళి నామహా దైవనాలింపవా
యేరాయింత పరాకు శాయుటలు ము న్నేనాటనుగ్గంరా
రారా మొక్కెదచక్కనయ్య యిటుమే • రాకాశిఅంబూనగన్ 42

మ. పగయింకేటికి సార్భక్తుడను ని పాదద్వయిన్ నమ్మితిన్
తగదీజాలము దీనపోషక భవ • గానానదాసుండ యే
వగనయినన్ ననుబ్రోవ[illegible]క నీవ యిరణబు చాలింపుమా
ఖగరాడ్వాహన చెడ్డదాకనకమా • కంసాలిశివనప్పగా 43

ఉ. సుంశరధారిసన్నగణ • మాటికిధ్యానమొనర్చుచుంటినా
ముందరనిల్చియేటికిటు • మూర్ఖుడవై పలవించెదవంచు ని
సుందరరూపమేర్పడగ • జూపగదయ్య పరాకు నొందియీ
నిందలబొందకయ్యిటు • [illegible]జూపగదయ్య రక్షకా 44

ఉ. నీవెసమస్తలోకములు • నిశ్చలబుద్ధి నిసృష్టిజేయుచున్
నీవెసమస్తలోకములు • నిర్ణయకీర్తి నిరక్షజేయుచున్
నీవెసమస్తలోకములు • నేరుపుతోలయమొందజేయుచున్
గావమబ్రోవ చింపగను • కర్తవు భర్తవు కంపనుర్వరా 45

మ. అకలంకుండవు ఆదిపూరుషుడవా • యానామరూపంబులన్
సకలంబుల్ సృజియింపబెంపలయముల్ • జేయంగదాతరవై
అకటా నీవమరుండ వెరుగలుగుచున్ • అజ్ఞానులెల్లప్పుడున్
సుకరంబొప్పగ మేమెయొంచ నెవరో • సుజ్ఞానరత్నాకరా 4

మ. తలపోయన్ విశమానసీ చరితముల్ దెత్తోటనీకిల్బిషల్
ఖలుండౌ ఘంటలకన్నుదన్ తులువకున్ ... బాగిన్
యలమిన్ నిచ్చిన మోక్షదాయకుండవే • యెవ్వేళనిన్నేమనీ
యిల పైభక్తులగావజాలవహరీ • యేమందురా నిన్నికన్॥ 47

ఉ. యేమిగరామచంద్రినను • నెవ్వరుగాతురటంచు నెంచిని
వేమియుపల్కరించవును • హీవలయంబున నిన్నుబోలగా
సాములు లేరటంచుమును • సాధులుపల్కినపల్కులన్నియున్
వేమరునాలకించితిను • వేడితినాదరిజేరిబ్రోవుమా॥ 48

ఉ. పావననాముడంచుమును • పండితులెల్లను బ్రస్తుతిందికో
గావనుబ్రోవకర్తవని • కంజదళాక్షుడ వేదమంత్రముల్
భూ వలయంబునందెలుప • బుద్ధినిజంబని నమ్మినన్నే
నేవిధి వేడినన్ బలుక • వేమనినిందయొసర్తుదైవమా॥ 49

ఉ. దైవముతల్లిదండ్రిగురు • ధాతవునీవయటంచు వేడ్కనీ
పావననామ మెల్లవుడు • ప్రస్తుతిజేయుచు నుంటినన్ననీ
వెవ్విధిబ్రోతువో కరుణ • నెవ్విధిగాతువొ దీనరక్షనే
నెవ్వరివేడబోను ననునేగతి • నాదరణంబొనర్తువో॥ 50

ఉ. యెవ్వరివేడబోకనను • నేగతిబ్రోచిన బ్రోవకున్ననే
చివ్వనునైననీస్మరణ • జేసెదమానను మానవింకన్
పువ్వులుకానితోడపని • బోలినవాడనటంచు నెంచుమీ
కవ్వడిసారథీమతిని • గాదనబోక కటాక్షముంచుమీ॥ 51

ఉ. వందనమిందు శ్రీపతను • నాత్మలతన్ కృపజూపుమయ్యనా
యందువశాంతిజెందకను • యాపన్నులముల్ నమకూర్పుమయ్యనా
మందరనిల్చిశ్రీదనవు • మోహనరూపము జూపుమయ్యనన్
బందె వెట్టకయ్యపెను • భామలబాపగదయ్య రక్షకా॥ 52

మ. సరసిజాప్తకులబ్ధిచంద్ర యొప్పుచీ • సేవన్ విడన్ జాలనో
పరమాశ్చర్యదయజూడుమయించుమదిలో • భావించుచుం గేశసుభా
కర నీరూపముజూపుమంటిమదినీ • కంజాతపాదద్వయిం
గురిగానమ్మితి యోటికీపగలునా • కర్పూరారుల ద్రుంపుమా 53

చ. కనకపు చేలముల్ సురని • కాయముగాచెడి శంకచక్రిముల్
దనరగ నిందిరాసతియు • తాండవమున్ యురమందునల్పని
ఘనమగుచల్లహారావులను • గాంచుచునన్న దలించి శేపినా
మనమును సంకనంబొదవ • మాన్నదర్శనమిమ్ము రక్షకా। 54

చ. పిల్చినపల్కవ దశని • బెక్కుదెరంగుల దెల్పుశాస్త్రముల్
మెలమిని నమ్మిపిల్చినను యేమనిపల్కవుధర్మమానవే
ఖలుడనటంచునెంచకనే • కాంచనచేలమదీయమానసం
బలరగపల్కరించగదె • అంబుజలోచన జాలమేటికిన్। 55

శా. నేడే నిమ్ముమదీయదర్శనముజా • లం జేలసచ్చారితా
జాడన్ వేడుకనొంది నామనసుదయో • జన్ శాయునింకేలగా
తోడ్తోవారలు మెచ్చ శీఘ్రిగతినీ • తోరంపురూర్మిన్ మదిన్
వీడన్ జేయక దర్శనంబొసగు • మీవిశ్వేశ నేమ్రొక్కెదన్ 56

శా. ఆలస్యంబిక వద్దునీదినముగా • అంభోజపత్రేక్షణా
జాలంబైనను సౌర్యజాలనుసుమీ • సత్యంబుగాజెల్పితిన్
మేలాయింక చలంబు రక్షక • భవద్దాసుండగానారమా
ల్లోలాదీనకృపాంతరంగదలమ • లాదర్శనంబివ్వరా। 57

మ. వలదీజాలము శేషదేవశయనమా • వాత్సల్యముం జూపి నా
తలపుల్ దీర్చగ దర్శనంబొసగుమీ • దాక్షిణ్య దీక్షాత్మకా
చలముంబూనగ నేల దివ్యతరవా • చాధర్మసంచారినా
కులమార్గంబులు నెంచకన్ నిలువుమీ • కామ్యార్థముల్ దీర్పగన్। 58

శా. యేలాపిల్చినరావు నీకొఱకునే • నెంతేని విన్నవింతు నీ
వేళాజాలిదలంపవింకేటికి సమా • యీకాలవంబేలరా
కాలాతీతము కాని దర్శనము నీ • కాంక్షించితిన్ వేగరా
శ్రీలోలాకరుణాలవాలవరదా • జాలంబుధర్మంబురా। 59

శా. సారంబేమియు లేని సంస్మరణయందా • సక్తి బుట్టించినన్
కారాగారనిబద్ధు జేసితివి నీ • కారుణ్యముంజూపరా
రారాదర్శనమీరబంధనముతో • రామా దయంజూడరా
నీరాశక్తి బడియుంటి నీకృపకునై • పెక్కేల పాడ్గానరా। 60

చ. అరువదిభక్తిమార్గముల • అంబుజలోచన మ్రొక్కి వేడితిన్
కరమనురాగయుక్తి నను • గాంచవు దర్శనమియ్యకుంటివా
పరమపవిత్రనీదినము • పండెను నైచితి నీవురాకకున్
స్థిరమతిదర్శనంబొసగు • శ్రీకరరూప శుభంకరాననా 61

మ. తలదీవై తము దానవపోషకభవ • ద్వాత్సల్యముం జూపరా
కలలోనైనను నీదురూపమునకై • కాంక్షించియున్నాడనే
పలుమాటల్ వలదింక నించుకయు నా • పాలింటి భద్రాత్మకా
చలముం జూపక దర్శనంబొసగుమీ • చక్రాదిదేవస్తుతా 62

ఉ. యవ్వరి ప్రోవయత్నమున • యుంచక నన్ననజాలకుంటివా
యెవ్వని జంపయత్నమున • యుంచక నామనవాలకింపవా
చివ్వున బిల్చితిన్ వినుము • శ్రీధవ నే నధమాధముండనున్
యవ్వరు ప్రాపులేదికను • వేగమె బ్రోవర దానవాంతకా 63

ఉ. యిందిర వామభాగమున • నొప్పుచునుండగ శంఖచక్రముల్
గ్రందుగ చేతులన్ మెరయ • గ్రద్దన తద్దయు ముద్దునొప్పు నీ
సుందరరూపు నాకనుల • జూడగ జేయర దైవరాయ న
న్నెందుకు కావు దేసెదవు • ఈశ్వరచిత్తవిహారశార్ఙ్గమా 64

ఉ. నీవగు మోహముం గాంచుటకు ◆ నీరజపత్రవిశాలనేత్ర నీ
యావరణాభిరామసంబు బల ◆ వించుచునుండె నుకన్న దోయియున్
మానక గావరాయలును ◆ మావనమాలిటు వేగనచ్చి
దీనుని వాంఛ వేగనక ◆ వేర్చగదయ్య రఘుప్రదీపకా 65

ఉ. యింతని వేడినం బలుక ◆ వయ్యె యెరుక హేమసంను యీ
పంతయు సత్కృపారసము ◆ జూపవు దీనుడనన్న జూడవే
నెంతని వేడుదుం కఠిన ◆ మింతయు పీడవు రామరామ నీ
పంతము సత్కృపామహిమ ◆ చయ్యన జూపర జాలమేటికిన్ 66

శా. వైరంబేటికి నీదుభక్తుడను నీ ◆ వాత్సల్యముం జూపవే
రారా మందరధారి యింతకినమే ◆ రా మారు బల్కందరా
శ్రీరంగేశ్వర నాదుపాపమున నీ ◆ చిత్తంబు కాఠిన్యమున్
జేరంగా దననేల పల్కవు హరీ ◆ చక్రాయుధా యీయెడన్ 67

ఉ. నీపద సేవ జేసిమును ◆ నెందరభీష్టము నొందలేదు నే
నీపదసేవ జేయుటకు ◆ నోపనొ రాక్షసలోకనాశనీ
రూపము జూడగాదగనొ ◆ రూపము నొంది పాపజాలినో
నేపగ వాడనో తెలియ ◆ నేర్పడ చెప్పగరాదొ కేశవా 68

ఉ. దీనులపాలఁగల్గువను ◆ దేవత యూజకవంచు శాస్త్రికుల్
గానగవచ్చుచుండెనది ◆ గాదనకుంచిన నన్ను నేల వా
దానవవంశ కంటకసు ◆ ధార్మిక కల్లమె నమ్మికాముడిం
ఖ్యానవరాయణుండనుట ◆ తప్పుము మీ రఘువంశచంద్రమా 69

ఉ. ద్వాపరమందు భూసురుడు ◆ దెచ్చిన చేరెడు నటుకుల్ ముదం
బొప్పగ నొక్క సంపదల ◆ నిచ్చితివంచు మునీంద్రులాడునా
యాపలుకుల్ స్థిరంబులని ◆ యుబ్బినినుం గొనియాడితింకనీ
పొప్రు తెరంగెరింగితిని ◆ భక్తుణకర్తవు చాలుచాలదే 70

ఉ. కొందఱు కేశవుండనుచు • కొందఱు ఈశ్వరుడంచు వాదనల్
మందమనస్కులైనయిట్టి • మాధవనీదగురూపమేకదా
అందరికన్నిరూపముల • నయ్యయిగానగవచ్చు నాకుమాం
త్రొందరిబోలి దర్శనము • నందగజేయుమ దేమిపాపమో॥ 71

మ. చిరుతత్వంబుననాని వెంటజనినా • బృందావనాలోకమున్
బరిమార్గ్నాపయిరాతియాపతిని మేల్ • భామామణిన్ జేయవా
బరమైశ్వర్యముగాగబృత్యుడగునా • యాదేవతాపుత్రునిన్
త్వరలోవాకిముమిచ్చిబోవగనులేదా • పక్షిరాడ్వాహకా॥ 72

ఉ. ఆలనిబంధులంచనిహ • దాత్మజులంచనిమిత్రులంచనిన్
మేలగుభాగ్యభోగ్యముల • నాకెనయవ్వరటంచు గర్వమున్
నెలమివహించినీపుడి • యమారగనాడెదుమాయలాటకున్
మూలముగానలేకకదు • మూర్ఖులునై చడజూతులుర్వికోన్॥ 73

ఉ. నేనెనుపుస్తముస్గడన • నేహ్నవజేసితినంచుధర్మముల్
నేనెయొనర్చుదంచునను • నెవ్వరుబోలుదురీ జగంబునన్
గానమటంచుగర్వమున • కాదులుగూయుదు రెంతవారినిన్
పూనికనీవెనేననగ • బోలునుగాకొసులాడజెల్లునే॥ 74

చ, తులువలుకొందరిమ్మహిని • తోయజలోచననిష్న గానకన్
యులతమరాధికారులని • యొక్కుడుగర్వితచిత్తవృత్తితో
నిలుకడకాసివర్తిలుదు • రీశ్వరనీదగు మాయగానిగా
నిలనెవడోపు పెక్కులగు • నీల్గుబునీదగుమాయమోగదా॥ 75

ఉ. చచ్చినవానికేడ్చెదరు • చక్రిమహాయుధధారిపోరికిన్
జచ్చుటనైజమేస్థిరము • జీవములేరికిబ్రహ్మయైననున్
జచ్చునొకప్పుడావనికి • జాలిదలంపగనేల శ్రీధరా
బొచ్చెసులేనినీకరుణ • బొందగజాలిదలంప మేలగున్॥ 76

ఉ. అన్నలు దమ్ములున్ సుతులు । అలని మిత్రులటంచు వెఱ్ఱితై
గన్నన భ్రాంతిఁ గాంచెదను । గాంతురు యించుక ప్రాణవాయువుల్
తిన్నగ భానుసూనుపుర । తోవను బట్టు వేళ ధిక్కతై
అన్నలు దమ్ములెవ్వరును । అడ్డము జొచ్చెదరయ్య మాధవా। 77

ఉ. ఆపద నొందు వేళ ప్రియ । మారగ పిల్చిన బల్కువాడెడా
ప్రేవకుడంచు నమ్మవలె । పల్మరు నంతనమందు వేళలో
దాపు రయనేకమందిరమ । దీనత నొందిన నీవు దప్ప వేఱల్
జూపగ నెక్కడైన గన । జాయను నిల్వ మదుష్టని గ్రహా। 78

చ. కరమనురాగవృత్తి నిను । గాంచుటకై కనుదోయి వాచెనీ
నిరుపమ సత్కృపారసపు । నీటగు మాటలు జూడ గాంచగా
వారివారి కర్ణయుగ్మములు । అక్కట నీరీక్షణ సేయుచుండెనా
పరమకృపాబ్ధి యింతపగ । బూనగ న్యాయమె లోకపావనా। 79

శా. నీవేగాకితరంబు లీజగములన్ । నీక్షింపగా లేదు తే
దీవే సర్వము నిండియుండుదువు నీ । యందుండు సర్వంబునన్
భావింపన్ ననువు గానిదొక్కటియు నీ । భూమ్యాగ సంబంధు నే
తోవన్ జూచిన గానరాదుగదనా । తోవెట్టుగా జేసెదో। 80

మ. ఘనమాదీనుడనంచు మొఱ్ఱిడినన్ । కన్నెత్తి వీక్షింపవ్రా
గవవానాదగు కాయక్లేశములు నీ । గంభీరచిత్తంబునన్
వినవా నేపలుమారు వేడినను నీ । వీన్ దోయి కాసింతయున్
మనవాలించుదలంపవా మనములో । మానాధ నీసేవకున్। 81

ఉ. రమ్మనినంత రాదగదె । కాలిలలామ దయారసంబునన్
జన్మగ నొందిదీనయని । జాలిగ జుట్ గొని బల్కరాదనీ
సొమ్ముదొలంగు నాచరణ । సారవమౌల్ గనజేయవే మనన్
రమ్ము మదీయ [illegible]పావనము । రాశిల జేయుము రాఘవేశ్వరా। 82

ఉ. రాగదరోరి రామనను • రక్షణసేయఁగదోరి ప్రేమమీయా
దాఁగుదుమాతలేయిటకు • దైర్యములెల్లమాకటాక్షమంచుమీ
యాగమస్తోత్రధామశ్రవ • యేటికిబూనవ్వు వైరిభీమనా
కేశరిసూనుసాంగిజిత • కామునమస్తిదెలోకపావనా। 83

మ. పరవీరోత్తమనీదుదర్శనముకై • వేమారుచింతింగచితిన్
పరవేమిన్ మనపందులేదికనుని • మాత్సర్యమర్గాధేశుమిగా
వరమర్ధించితివేడ్కతో నెనగుమీ • వాదేలరక్షింపుమీ
కరుణాసాగరరామనామనవిగై • కోరావరాకెలరా। 84

చ. మరిచూటలేదుమీస్మరణ • మాకితరేఛ్ఛమరేమిలేమనే
పరులనువేడలేదునను • కాములబెట్టుటనీతిగాదునీ
మరుగొనతుంటుంచునెద • మక్కువతోగొనియాడుచుంటినీ
పరమపవిత్రమాకరుణ • బాల్పడకాయర జానకీవరా। 85

ఉ. నీవెటనుందువనుచు • నోచనజేసినముందువంతటన్
నీవునులేనిస్థానమది • నెచ్చటగానగరాదు జూడగా
నీవిటనుండుపంచనిన • నెక్కడగానగరావుమాయకున్
లోనయియుంటివీవువర • తంత్రుడవీవెగదారమాకరా। 86

ఉ. తల్లివటన్ననీవెమరి • తండ్రివటన్ననునీవెగాకయీ
కల్లరితల్లిదండ్రులను • ఖాయముజేతుగనేలనాయముం
డల్లగజేయతల్లియును • యప్పయుదప్పగ జేతురయ్యనీ
వల్లగజాయడంగునది • వైరివినాశన వార్ధిబంధనా। 87

మ. యిటులెంతో విలపింపనించుకయునీ • వీక్షింపవాకన్నులన్
చటులక్రోధమునాయెడన్ గలిగెనా • చక్రాదాయియ్యెడన్
పటురోపంబికమానుసచ్ఛరితనీ • పాలైతినింకన్ ననున్
మెటులైనన్ దయజూడగావలెనధీ • యేరాక్షపాపాంధ్య। 88

మ. మరణించేటికిదీశ పోవఁ కననున్ • మన్నించరా సత్వరన్
దొరుగన్ నట్టుల నూడదీవు వరిలేరా • యెట్టనే తాఖుర్దన్
మరుగుల్ జేర్చగ రాకదీనునికృపా • మగ్నత్వనిక్ష జేయరా
పరమార్కర్షణలోఁ దగుంటినినరన్ • శాటిల్లగా జేయుమీ॥ 89

మ॥ మనుపేనీవనియుంటివంటకమపే • మన్దీనులంగాంతువం
చనఘూరయా వలుకిప్పుడున్ మనువమే • లో నావరంధామనీ
తనుమాటల్ మరిదప్పినన్ సిలచునా • యజ్ఞానవాక్యంబులన్
వినుమానాకొరకట్టనిందలమునీ • వున్బొందగా చేకో॥ 90

మ. తన్నదయ్యానను బోటిమానవుని బల్ • తాపంబులన్ దీర్చగా
ఖగరాడ్వాహనవంతమూ నెదవునీ • గాంభీర్యదైర్యంబులున్
జగతిన్ వమ్మయిపోవుతానవతులా • ద్యత్పూరియీమాత్రికై
అగడున్ బొంగగ నేలలోకమునసీ • యైశ్వర్యముల్ బోవునా॥ 91

మ. కలదీ వైరమునీకుదానునివమున్ • వైకుంఠసద్వాసనీ
వలనేల క్కొనునామనంబునిజమీ • వాదేలచాలింపుమీ
తలపుల్ దీర్పవముతానవాంతకననున్ • తప్పింపగా బోకుమీ
ఫలశిక్షానుజనాళిరక్షమనునా • కామ్యార్థముల్ దీర్పుమీ 92

ఉ. దీనజనావనానినుము • దంబున వేడినపల్కు వేమినీ
ధ్యానమొనర్చునప్పుగన • దల్పవదేమి పవిత్రరూపనిన్
గానగదీక్షబూనుమది • కామ్యముదీర్చవదేమిచిత్రమో
ధ్యానపరాయణావిడను • దీక్షయభీష్టముదీర్పకుండినన్ 93

ఉ. దీక్షవహించితీవ్రముగ • దీనిలనెల్లను వేడ్కగావనో
అక్షయశాక్యదీనుడను • అర్ధశతత్రిదనంచునెంచితో
దీక్షనుపీడినాయుడల • దీక్షవహించితో బో దివ్యంచునన్
శిక్షగబాధబోకమది • కామ్యముదీర్పరశ్రీరమావరా 94

ఉ. ప్రాయిగమావరాయనుచు ♦ నోర్పుగబిల్చిననీదుగుండియల్
రాయిగజేసినామనవి ♦ రవ్వయుపీనులనాలకింప ప్రా
కాయుజుగన్నతండ్రినిక ♦ కారులుబేర్లెదనించుకైన నే
జేయనుయోచనన్మదిని ♦ జెప్పితి జెప్పితి జెప్పితిన్ సుమీ 95

శా. తావాదర్శనమీయవానను కృపన్ ♦ రక్షించవా దీనుడన్
దేవాబ్రోవగలేవదాసునియడన్ ♦ దాక్షిణ్యమున్ జూపవా
యీవాకోరినయీప్సితార్థములునా ♦ యుల్లంబురంజిల్లగా
యీవేళన్పాడజూపవారఘువరా ♦ యీప్సార్థముల్ దీర్పవా 96

మ. యిదుగోనీదగుదర్శనంబుకొరకై ♦ యీవేళదీక్షించితిన్
మదినాలోచనజేసిదర్శనముయీ ♦ మ్మారమ్మమ్ము మమ్మేలికిన్
తుదమాటంచిటుదెల్పితీదినమునన్ ♦ దప్పంగదప్పౌజుమీ
సదయాత్మానను వీధిబెట్టకుమునీ ♦ సచ్చారితల్ నిల్పుమీ 97

చ. తెలసితినింకనీబలము ♦ తెల్లముగానలవాకుతల్లియున్
నెలమినినిల్లుబోవిడల ♦ ద్రోయగబూనినయంతమాత్ర నే
బలముదొలంగిసోదరుని ♦ భార్యనువెంటనుగొంచరణ్యమున్
బిలబిలజొచ్చితీవునను ♦ బ్రోచెదవంచనమ్మజెల్లునే 98

మ. ఒకశేదక్కువనిన్నుబిల్చుటకునా ♦ రయ్యోవిధంబుల్ సుమీ
పకమారైనను పల్కరించవుగదా ♦ వాహా శిలాశింకనీ
సకలాద్యత్మత నెందుదాచితివిరా ♦ సామీపరాకేలరా
యికనైనన్ కాయరారఘువరా ♦ యింకెవ్వరిన్ వేడరా 99

ఉ. శ్రీవరనీకొసంగితిని ♦ చక్కనిమత్కవికన్యకన్ వెసన్
భావమునన్ దయారసము ♦ బర్వగదీనిపరిగ్రహించినీ
భావలయంబునన్ శశియు ♦ భానుడునీదగుచారితంబులన్
స్థావరమెంతకాలమిడి ♦ చక్కగనంతటికాలముం సుమీ 100

ఉ. మంగళమిందిరాహృదయు • మన్ననమంగళముంబు జేకుఁగా
మంగళమిందుశేఖరుని • మంత్రిసురాజము మంగళంబు నీ
కంగజుగన్న తండ్రి శుభ • మంగళమంబుధిగర్వభంగ నే
మంగళహారతిచ్చితిని • మన్ననగాఁగొనవయ్య మొక్కెదఁ 10

సంపూర్ణము.



Printed by B. SATYANARAYANA,
AT CH. RAMAMURTY AND SONS, VIZIANAGRAM.

శ్రీ మలపాటి రామమూర్తి అండ్ సన్సు
విజయనగరం

ఇక్కడ దొరుకు గ్రంథములు

పురుషులకు శుద్ధప్రతులు

గురుమంత్రము, కరన్యాసము, మాతృకా న్యాసము, హంస, నారాయణ, కృష్ణమంత్రములుగల ప్రతి.	0-1-0

స్త్రీలకు శుద్ధప్రతులు

గురుమంత్రము, కృష్ణహంస మంత్రములు, సంకల్ప స్నానముగల ప్రతి.	0-1-0

శుద్ధప్రతులు

ఋగ్వేద, యజుర్వేద, పురుషసూక్తం, శ్రీసూక్తం, మన్యుసూక్తం, భూసూక్తం.	0-1-0

మంగళగిరి కృష్ణద్వైపాయనకవిచే రచింపబడినది.

శృంగార చాటూక్తి	0-2-0

తోట్లకట సీతారామయ్యగారిచే రచియింపబడినవి.

కుశాభాండేశ్వర కథా కీర్తన ఆనందభైరవి రాగం.	0-1-0
కలికాల ప్రవర్తనాభివర్ణన	0-[illegible]-6

అడిదము సూర్యకవిగారిచే రచియింపబడినవి.

రామ శతకము	0-1-0
చంద్ర శతకము	0-1-0

శశిరేఖ. (వాట్లు శ్రీరామరాజుగారిచే రచియింప బడినది)	0-1-0
సత్యహరిశ్చంద్రనాటకము. (కాశీపతి సూరకవిగారి విరచితము)	0-8-0
శృంగార రసమంజరి, (చేరి కాశీనాథ శాస్త్రిగారి విరచితము.)	0-6-0
గాంధారి కల్యాణ (అచ్చులోనున్నది.)	0-4-0